ఆరోగ్యశ్రీ కార్డులో కుటుంబాన్నంతా ఎక్కించారు



నాపేరు మద్దగపు లక్ష్మిరెడ్డి, వెలుగోడు మండలం గుంతకాందాలలో నివాసముంటాము. నేను ఎపుడో తీసుకున్న ఆరోగ్యశ్రీ కార్డులో నా సంతానం, కుటుంబ సభ్యుల పేర్లు ఎక్కించుకోవడానికి ఎన్నో సమస్యలు ఎదురయ్యాయి. కార్యాలయాల చుట్టూ తిరిగినా పనులు కాలేదు. అయితే జగనన్న సురక్ష కార్యక్రమంలో వలంటీరు, అధికారులకు విన్నవించుకోగా, నా అభ్యర్థన అతిసులువుగా పరిష్కరించారు. ఎక్కడికీ వెళ్లకుండా ఇంటివద్దనే నాకుటుంబ సభ్యుల పేర్లన్నీ ఆరోగ్యశ్రీ కార్డులో చేర్చారు.

దరఖాస్తు చేసిన వెంటనే సర్టిఫికెట్ల మంజూరు



నాపేరు మౌలాలి, నాది కొత్తపల్లి మండలం నందికుంట గ్రామం. ఇదివరకు మేము ఇన్‌కం, క్యాస్ట్ సర్టిఫికెట్లు తీసుకునేందుకు, దరఖాస్తు చేసుకున్న 15 రోజులవరకు వేచిచూడాల్సి వచ్చేది. అదికూడా మండల కేంద్రానికి వెళ్లవలసి వచ్చేది. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామ వలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి ఏ సర్టిఫికెట్ అవసమో అడిగి దరఖాస్తు చేయించారు. దరఖాస్తు చేసుకున్న వెంటనే సురక్ష గ్రామసభలో అధికారులు సర్టిఫికెట్ మంజూరు చేస్తున్నారు. చాలా సంతోషంగా ఉంది.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి
- గుంతకందాల గ్రామంలో 'జగనన్న సురక్ష'



గుంతకందాలలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

వెలుగోడు: ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులు ఏ ఒక్కరూ మిస్ కాకూడదన్నదే జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యమని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. గురువారం గుంతకందాల గ్రా మంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు 11 రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. గ్రామంలో 230 మంది దరఖాస్తు చేసుకోగా 223 మంది సమస్యలకు పరిష్కారం చూపించి, ధ్రువ పత్రాలు అందజేశారు. మిగతా 7 మందికి కూడా ధ్రువపత్రాలు అందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..గత నెల 23 వ తేదీ నుంచి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారన్నారు. వివిధ రకాల సర్టిఫికెట్ల కో సం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన పని లే కుండా మీ ఊర్లోనే ఇచ్చేందుకు ఈ కార్యక్రమం తలపెట్టామన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ దేశం తిరుపంరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, గ్రామ సర్పంచ్ మేలు అచ్చెమ్మ, ఎంపీటీసీ సుమలత, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారం కోసమే..

ఆత్మకూరు: ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసమే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి అన్నారు. ఆత్మకూరు పట్టణంలోని ఖాజ్రామసీదు, గరీబ్‌నగర్ సచివాలయ పరిధిలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్, కమిషనర్ శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల అధ్యక్షులు సయ్యద్ మీర్, రాజమోహన్‌రెడ్డి, తహసీల్దార్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా, మున్సిపల్ చైర్‌పర్సన్

బాబువన్నీ అబద్ధపు హామీలు

మహానంది: ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు అధికారం కోసం అన్నీ అబద్ధపు హామీలు ఇస్తున్నారని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో, బండిఆత్మకూరు మండలం భోజనం గ్రామంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. బుక్కాపురంలో 341 మందికి, భోజనంలో 419 మంది వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందించారు. కార్యక్రమంలో మహానంది ట్రస్టుబోర్డు చైర్మన్ కొమ్మా పాలమహేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ కేవీ ఆర్ మహేశ్వరరెడ్డి, మండల కన్వీనర్ బారెడ్డి శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ కుంచపు లక్ష్మీనరసమ్మ, సర్పంచులు పాల్గొన్నారు.

మోసానికి కొండగుర్తు చంద్రబాబు

ఆత్మకూరురూరల్: ఎన్నికల ముందు వాగండంబరంగా హామీలు ఇవ్వడం, గెలిచిన తరువాత నిబంధనల పేరిట ఎగరగొట్టడం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నైజమని, ఆయన అబద్దానికి, మోసానికి, అపనమ్మకానికి కొండగుర్తుగా నిలిచాడని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి విశ్లేషించారు. గురువారం మధ్యాహ్నం మండలంలోని క్రిష్టాపురం గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో అమలాపురం, క్రిష్టాపురం గ్రామపంచాయతీల పరిధిలో 269 మందికి ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ. అన్నిరకాల రైతు రుణాలను మాఫీ చేస్తానని 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ఆ తరువాత షరతుల పేరిట పావు శాతం రైతులకు కూడా రుణమాఫీ చేయకుండా మోసం చేశారని గుర్తుచేశారు. మండల ప్రత్యేకాధికారి పరమేశ్వరి, జెడ్పీటీసీ జి శివశంకరరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సురేష్, ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి, మండల జేఏసీ అధ్యక్షులు రాజమోహన్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అర్హులెవ్వరూ పథకాలకు దూరం కాకూడదు

- ఎమ్మెల్యే తొగురు ఆర్థర్
- బానుముక్కలలో జగనన్న సురక్ష



బానుముక్కలలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్

పాములపాడు: రాష్ట్రంలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన వారెవ్వరూ దూరం కాకూడదనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్షకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. గురువారం మండలంలోని బానుముక్కల గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి దేశంలోని ఇతర రాష్ట్రాలు ఏపీ వైపు చూస్తున్నాయన్నారు. ఇతర రాష్ట్రాల ఐఏఎస్ అధికారులు పథకా పై స్టడీ చేస్తున్నారని, ఇది మనకు గర్వకారణమన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో ఎమ్మెల్యేలు, అధికారులు నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు వీలవుతుందన్నారు. గ్రామంలో 206 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

పరిష్కారం కాకపోతే ఫోన్ చేయండి

భానుముక్కల గ్రామంలో జీవించి ఉన్న అమీనాబి అనే వృద్ధురాలు కొన్ని సంవత్సరాలుగా రేషన్ ఇవ్వడంలేదని, ఆధార్‌కార్డు నమోదులో చనిపోయినట్లు వస్తుందని ఎమ్మెల్యే ఎదుట వాపోయింది. వెంటనే పరిష్కరించి బియ్యం అందివ్వాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పరిష్కారం కాకపోతే తనకు ఫోన్ చేయాలని ఆ మహిళకు ఫోన్‌నెంబరు రాసి ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ రత్నరాధిక, ఎంపీడీఓ గోపీకృష్ణ, కో ఆప్టెడ్‌ముర్తుజవలి, మాజీ సర్పంచు బాలునాయక్, జేఎస్‌సీ కన్వీనర్ రమణారెడ్డి, చౌడయ్య, బాలీశ్వరెడ్డి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష దేశంలోనే గొప్పది

నందికొట్కూరు: జగనన్న సురక్ష దేశంలోనే గొప్ప కార్యక్రమమని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని జైకిసాన్ పార్కులో 5, 6 వార్డుల సచివాలయాలకు చెందిన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్‌తో పాటు కమిషనర్ కిషోర్, కౌన్సిలర్లు రాధిక, హామీద్, లాలు హాజరై లబ్ధిదారులకు పలు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. సచివాలయం 5 పరిధిలో లో 680మందికి, 6వ సచివాలయంలో 765 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల మైనార్టీ జోనల్ కన్వీనర్, సచివాలయ జేసీఎస్ అబుబక్కర్, వైఎస్సార్‌సీపీ నాయకులు వలిబాషా తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ న్యాయం

నందికొట్కూరు రూరల్ : అర్హులందరికీ న్యాయం చేయాలనే ఉద్దేశంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని మండల ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని 10.బొల్లవరం గ్రామంలో అధికారులు, నాయకులు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచి లక్ష్మీదేవి, తహసీల్దార్ రాజశేఖర్ బాబు, ఎంపీడీవో శోభారాణి, నాయకులు, రాఘవరెడ్డి, నాగభూషణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పైసా ఖర్చులేకుండా 11 రకాల సర్టిఫికెట్లు

జూపాడుబంగ్లా: పైసా ఖర్చు, ఎలాంటి పరపతిలేకుండానే అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలివ్వడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎంపీడీఓ సుబ్రమణ్యశర్మ, ఎంపీపీ సువర్ణమ్మ, తహసీల్దార్ పుల్లయ్య, వైఎస్ ఎంపీపీ కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం మండ్లెం–2 సచివాలయం పరిధిలో జగనన్నసురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం–2 పరిధిలో 373 మంది పలు రకాల సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకోగా వారిలో 360మందికి అందజేశారు. కార్యక్రమంలో ఏఈలు బషీర్, నాగేంద్ర, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి సురక్ష

కొత్తపల్లి: అర్హత ఉన్న ఏ ఒక్కరు సంక్షేమ పథకాలను దూరం కాకుడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని నియోజకవర్గ ప్రత్యేకాధికారి రఘురామ్, సర్పంచు నిత్యలక్ష్మీదేవి అన్నారు. గురువారం మండలంలోని నందికుంట గ్రామ సచివాలయం వద్ద ఎంపీడీఓ మేరీ, తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో 104 మంది వివిధ ధ్రువపత్రాలు మంజూరు చేశామన్నారు. అదేవిధంగా సచివాలయానికి పోయే రహదారిపై కొన్ని నెలలుగా నెలకొన్న సమస్యను తహసీల్దార్, ఎంపీడీల ఆధ్వర్యంలో నియోజక వర్గ ప్రత్యేకాధికారి రఘురామ్ సమస్యను పరిష్కారం చూపించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సింగారం వెంకటరమణ(రంగ), నాగంపల్లి సొసైటీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకు ప్రభుత్వ సేవలు

మిడుతూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల చెంతకు ప్రభుత్వ సేవలు అందుతున్నాయని ఎంపీడీఓ జీఎస్‌రెడ్డి, తహసీల్దార్ ప్రకాష్ బాబు అన్నారు. గురువారం మండలపరిధిలోని చెరుకుచెర్ల గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ మరియమ్మ అధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు ఆదాయ, కుల, కౌలు గుర్తింపు కార్డులు, తదితర ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పేరెడ్డి నారాయణరెడ్డి, రవికుమార్, పేరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, గుండం పెద్ద పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం కలిగిన ప్రభుత్వం

పగిడ్యాల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మానవత్వం కలిగిన ప్రభుత్వమని మండల జెడ్పీటీసీ పుల్యాల దివ్య, ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి అన్నారు. గురువారం స్థానిక గ్రామ సచివాలయం –1 వద్ద ఎంపీపీ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. 188 మందికి వివిధ ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటరమణ, తహసీల్దార్ భారతీ, హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రమాదేవి, సర్పంచ్ పెరుమాళ్ల శేషన్న, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.



నందికొట్కూరులో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, కమిషనర్



పగిడ్యాలలో ధ్రువపత్రాలు అందజేస్తున్న జెడ్పీటీసీ పుల్యాల దివ్య, అధికారులు



10బొల్లవరంలో ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి

క్లుప్తంగా

దత్తాత్రేయస్వామికి విశేష పూజలు



స్వామికి పూజలు నిర్వహిస్తున్న ఈఓ, అర్చకులు

శ్రీశైలంటెంపుల్ : లోకకల్యాణం కోసం శ్రీశైలదేవస్థానం గురువారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం కింద వెలసిన శ్రీదత్తాత్రేయస్వామికి విశేషపూజలను దేవస్థానం ఈఓ, అర్చకులు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజ జరిపించారు. అనంతరం దత్తాత్రేయస్వామికి అభిషేకాది, అర్చనలు చేసి ప్రసాద వితరణ గావించారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ



ఆంగ్ల అక్షరాలు చెబుతున్న చిన్నారి

మిడుతూరు: మండల పరిధిలోని చెరుకుచెర్ల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం ఎంపీడీఓ జీఎన్ఎస్‌రెడ్డి తనిఖీ చేశారు. కేంద్రంలోని చిన్నారులతో ఆంగ్ల అక్షరాలు , రైమ్స్ , నంబర్స్ చెప్పించారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రేణుకా దేవి, అంగన్ వాడీ వర్కర్ పాల్గొన్నారు.

నందికొట్కూరు పోస్టుమాస్టర్‌గా మోహన్‌రావు



పోస్టుమాస్టర్లను సన్మానిస్తున్న ఏజెంట్లు, సిబ్బంది

నందికొట్కూరు: నందికొట్కూరు పట్టణ బజారు పోస్టుమాస్టర్‌గా మోహన్‌రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఆత్మకూరు పట్టణ నుంచి బదిలీపై వచ్చారు. నందికొట్కూ రు పట్టణంలో పని చేసే నరేష్‌కుమార్ ఆత్మకూరుకు బదిలీపై వెళ్లారు. వీరిద్దరిని కార్యాలయ సిబ్బంది, ఏజెంట్లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏజెంట్లు సుధాకర్, క్రిష్టారెడ్డి, రహం, ప్రసాద్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలి

నందికొట్కూరు రూరల్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని మల్యాల సర్పంచ్ ఉమాదేవి కోరారు. బుధవారం మండల పరిధిలోని మల్యాల గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటారు. కార్యక్రమంలో వీఏఏ శాంతి రాజు, వైఎస్సార్ సీపీ నాయకులు ఎల్లనాయుడు, చంద్రశేఖర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

ఆత్మకూరు:ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా చూడాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏసురత్నం, పట్టణ కార్యదర్శి రణధీర్ కోరారు. బురదమయంగా మారికన బస్టాండ్ ఆవరణను గురువారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ లో వర్షాకాలం కావడంతో వర్షపు నీరు నిలిచిందని, దీంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అధికారులు స్పందించి బురద నీటిని తొలగించాలని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రామ్‌నాయక్ , సురేంద్ర, నాగేశ్వరరావు, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్లు



పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్ వేస్తున్న ఏడీఏ

ఆత్మకూరు: పట్టణంలోని పశువైద్యశాలలో జూనోసిస్‌డే సందర్భంగా పెంపుడు కుక్కలకు రెబిస్ వ్యాక్సిన్లు వేశారు. ఏడీఏ అరుణ మాట్లాడుతూ పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్ వేశామని, ఇంకా ఆత్మకూరు పశువైద్యశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. పెంపుడు కుక్కలకు వాటి యజమానులు వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. పశువైద్యాధికారులు అశోక్‌కుమార్, భువనేశ్వరి పాల్గొన్నారు.

పగిడ్యాల: ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పశుగణాభివృద్ధి కేంద్రం వద్ద వెటర్నరీ డాక్టర్ శ్రుతికీర్తి ఆధ్వర్యంలో పెంపుడు కుక్కలకు ర్యాబిస్ టీకా కార్యక్రమాన్ని చేపట్టారు. ఎంపీడీఓ వెంకటరమణ, తహసీల్దార్ భారతి, జెడ్పీటీసీ పుల్యాల దివ్య, ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి, హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రమాదేవి, గ్రామ సర్పంచ్ పెరుమాళ్ల శేషన్న కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఇస్కాల సర్పంచు కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

పాములపాడు: మండలంలోని ఇస్కాల గ్రామ సర్పంచు మౌలాలి తల్లి పుల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో రాలేకపోయారు. కాగా గురువారం ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. అలాగే గ్రామంలో ప్రమాదానికి గురై మంచానికి పరిమితమైన లింగ స్వామి పరిస్థితి తెలుసుకొని ఇంటికెళ్లి పరామర్శించారు. సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సహకారం అందించేందుకు కృషి చేస్తానని హామీఇచ్చారు. పీఎంసీ చైర్మన్‌మాలిక్, వైఎస్సార్‌సీపీ నాయకులు చౌడయ్య, రమణారెడ్డి, నాగిరెడ్డి, అంబన్న తదితరులు ఉన్నారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారుల దాడులు

మహానంది: మహానంది మండలంలో విద్యుత్ విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. గాజులపల్లె, బసవాపురం తదితర గ్రామాల్లో గురువారం అధికారులు దాడులు చేపట్టారు. అక్రమంగా విద్యుత్‌ను వినియోగిస్తున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు సమాచారం. గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా విద్యుత్‌ను వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని మహానంది మండల అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్‌రెడ్డి హెచ్చరించారు.

నేడు డయల్ యువర్ డీఎం

ఆత్మకూరు: ఏపీఎస్సార్‌టీసీ ఆత్మకూరు డిపో పరిధిలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై డయల్ యువర్ డీఎమ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు డీఎం మహేంద్రుడు గురువారం తెలిపారు. ప్రయాణికులు తమ సమస్యలను, సలహాలు, సూచనలను ఉదయం 11 నుంచి 12 గంటల వరకు సెల్ నెంబర్ 9959225801 నెంబర్‌కు ఫోన్ చేసి తెలుపవచ్చన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

1262 ఎకరాల్లో అరటి పంట నష్టం

మహానంది: మహానంది మండలంలో మండలంలో 1,262 ఎకరాల్లో అరటి పంటనష్టం జరిగిందని, 805 మంది రైతులు నష్టపోయారని ఉద్యానశాఖ అధికారి శ్రీధర్ గురువారం తెలిపారు. సుమారు రూ.1.26కోట్ల మేరకు నష్టం వాటిల్లిందన్నారు. గత నెలలో అకాల వర్షం, భీకరగాలులకు అరటితోటలు నేలకొరిగిన విషయం తెలిసిందే. తీవ్రంగా నష్టపోయిన రైతుల ఆవేదన చూసిన శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి క్షేత్రస్థాయిలో పంటలు సందర్శించి నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే నష్టపోయిన తోటల నివేదిక తయారు చేయాలని ఉద్యానశాఖ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక తయారు చేశారు.

మహానందిలో నేడు విరాటపర్వ పారాయణం

మహానంది: రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండాలని కోరుతూ మహానందిలో శుక్రవారం విరాటపర్వం పారాయణం నిర్వహిస్తున్నట్లు ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ నంద్యాలకు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక ప్రసంగికులు దివిహయగ్రీవాచార్యుల ఆధ్వర్యంలో సాయంత్రం కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు.

దరఖాస్తుల ఆహ్వానం

శ్రీశైలంప్రాజెక్ట్: శ్రీశైలం ప్రాజెక్ట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణిత అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వైవీ కొండారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గెస్ట్ ఫ్యాకల్టీగా తాత్కాలిక పద్ధతిన బోధించుటకు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 10వ తేదీ ఉదయం 9.30 గంటలకు ధ్రువ పత్రాలతో హాజరుకావాలన్నారు. ఎంపికైన అభ్యర్థికి నెలకు కనీస వేతనం రూ.10 వేలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

రింగ్‌రోడ్డులో మొక్కలు నాటే కార్యక్రమం

శ్రీశైలంటెంపుల్: పర్యావరణ పరిరక్షణకు , క్షేత్రాన్ని మరింతగా సుందరీకరించేందు శ్రీశైలంక్షేత్ర పరిధిలో దేవస్థానం పలు చోట్ల మరిన్ని మొక్కలను నాటిస్తోంది. ఇప్పటికే రింగ్ రోడ్డుకు కి ఇరువైపులా వివిధ రకాల మొక్కలను నాటారు. కాగా ప్రస్తుతం డివైడర్‌లో పలు రకాల మొక్కలు నాటుతున్నారు. మొత్తం నాలుగు వేల మొక్కలు నాటనున్నారు.

నేడు 'జగనన్న సురక్ష'

శ్రీశైలంప్రాజెక్ట్: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సున్నిపెంట సచివాలయం –1 లో శుక్రవారం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు గ్రామపంచాయితీ కార్యదర్శి బాలునాయక్ గురువారం తెలిపారు. కార్యక్రమానికి శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి హాజరవుతారని చెప్పారు. ప్రజలందరూ సచివాలయం –1 లో జరిగే జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి

నందికొట్కూరు: దళితుల హక్కుల కోసం మాజీ ఉపప్రధానమంత్రి బాబూ జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు.గురువారం పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తి దాయకమన్నాను.

ఈనెల 14న జాబ్‌మేళా

ఈ నెల 14న పట్టణ సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్‌మేళా ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కార్యకర్తగా పని చేస్తా

అధిష్టానం టికెట్ ఎవరికిచిన కార్యకర్తగా పని చేస్తాన ని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. గురువారం పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాత్రికేయులు నిజాలు రాసి విలువలు కాపాడుకోవాలన్నారు. వాస్తవాలు రాస్తే సామాజంలో గౌరవం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమి రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ షకూర్, మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బానీ, కౌన్సిలర్లు జాకీర్, ధర్మారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రఘురామయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంప్రాజెక్ట్: జాతీయ నాయకులు, దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం సున్నిపెంటలో నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కె.పుల్లయ్య , ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు వై.ఆశీర్వాదం, ఆటోమొబైల్స్ వర్కర్స్ యునియన్ అధ్యక్షుడు ఎ.బెనహర్ తదితరులు పాల్గొన్నారు.



జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్



జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు

భక్తులకు సౌకర్యాల కల్పనకు సహకరించండి



విశా ఫెర్రర్‌తో ఈఓ, చైర్మన్

మహానంది: మహానంది దేవస్థానం పరిధిలో పారిశుద్ధ్య పనుల్లో భాగంగా భక్తులకు సౌకర్యాలను కల్పించాలని ఆర్‌డీటీ మహిళా సాధికారత విభాగం డైరెక్టర్ విశాఫెర్రర్‌కు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆమె శ్రీకామేశ్వరీదేవి, మహానందీశ్వరుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్టుబోర్డు చైర్మన్ కొమ్మా పాలమహేశ్వరరెడ్డి, ఈఓ కాపు చంద్రశేఖర్ రెడ్డి, ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున ఆమెను కలిసి మహానంది పరిధిలో శానిటేషన్ పనుల్లో భాగంగా భక్తులకు సౌకర్యాల కల్పనకు సహకరించాలని కోరగా ఆమె సానుకూలంగా స్పందించారు.

నేడు మహానంది ధర్మకర్తల మండలి సమావేశం

మహానంది: మహానందీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సమావేశం శుక్రవారం ఏర్పాటు చేస్తున్నట్లు ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ నిజరూపదర్శనం నిరంతరం ఏర్పాటు చేయడం, పంచామృతాభిషేకం చేసుకునేందుకు సమయం నిర్ణయించడంతో పాటు మహానందీశ్వర మూలవిరాట్‌కు జల, క్షీరాభిషేకం ధరల నిర్ణయిస్తామన్నారు. దీంతో పాటు నిజరూపదర్శన రుసుము పెంపుదలపై ధర్మకర్తలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు.

జూపాడుబంగ్లాలో 19.8 మి.మీ వర్షపాతం

జూపాడుబంగ్లా: మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు మండలంలోని వివిధ గ్రామాల్లో 19.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఏఎస్ఓ హనుమంతు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గంలోని నందికొట్కూరు మండలంలో అత్యధికంగా 28.2 మిల్లీమీటర్ల వర్షపాతం కురవగా పాములపాడు మండలంలో అత్యల్పంగా 0.6 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లు తెలిపారు.

కష్టపడేతత్వం ఉంటేనే గుర్తింపు



స్వామి సన్నిధిలో నటుడు గుండు సుదర్శన్

మహానంది: ప్రతిభతో పాటు కష్టపడేతత్వం ఉంటేనే సినీ రంగంలో గుర్తింపు లభిస్తుందని ప్రముఖ సినీ హాస్యనటుడు గుండు సుదర్శన్ అన్నారు. మహానందీశ్వరస్వామి సన్నిధిలో గురువారం రాత్రి పూజలు నిర్వహించారు. దర్శనానికి వచ్చిన ఆయనకు ఎస్ఐ నాగేంద్రప్రసాద్, ఆలయ అధికారులు స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరీదేవి, మహానందీశ్వరస్వామి వార్లను దర్శించుకున్నారు. అనంతరం స్థానిక ఆశీర్వచన మండపంలో నటుడు సుదర్శన్‌కు స్వామి,అమ్మవార్ల ప్రసాదాలు అందించి వేదాశీర్వచనం చేశారు.